విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

కార్మిక చట్టాలను కాలరాసే ప్రభుత్వాలను గద్దె దింపుదాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర - కావలి: ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు. మేడే దినోత్సవ వేడుకలను సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో దామా అంకయ్య జెండా ఎగురవేశారు. అనంతరం ఏరియా వైద్యశాల వద్ద, మునిసిపల్ కార్యాలయం వద్ద సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే.నాగరాజు, ఎఐటీయుసి అనుబంధ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు జెండా ఎగురవేశారు. స్థానిక సిపిఐ కార్యాలయం నుండి మునిసిపల్ కార్యాలయం వరకు కార్మికులు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ బానిసత్వంలో మగ్గుతున్న కార్మికులకు విముక్తి కల్పిస్తూ, కార్మిక హక్కుల, రక్షణ కోసం వివిధ దేశాల్లో ఎన్నో ఉద్యమాలు చేసి చివరకు వాటిని సాధించుకున్నామన్నారు. అలా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తూ, కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. 8 గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని విధానాన్ని తీసుకొని వస్తూ పార్లమెంట్ లో బిల్ పాస్ చేయించాడని, దానికి మద్దతు పలుకుతూ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కుడా అసెంబ్లీలో కుడా ఆమోదించడం జరిగిందన్నారు. అయితే దీన్ని అమలు చేస్తే కార్మిక వర్గంలో వ్యతిరేకత వస్తుందని, ఉద్యోగుల్లో ఆందోళన వస్తుందని భయపడుతున్నారన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడు కోవలసిన బాధ్యత ప్రతి కార్మికునిపై ఉందన్నారు. మేడే స్ఫూర్తి తో కార్మికులు పోరాడి ప్రజా వ్యతిరేఖ విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాలను గద్దె దింపి మన హక్కులను రక్షించుకుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే.నాగరాజు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దమ్ము దర్గా బాబు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎండ్లూరి ఆదినారాయణ, గుంజి కిషోర్, పెద్ద ఎత్తున కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మేడేను పురస్కరించుకొని ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు ఏర్పాటు చేసిన ఏఐటీయుసి జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రముఖ న్యాయవాది అరిగెల నాగేంద్ర సాయి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ముందు అధికారంలోకి రాక పూర్వం కార్మికుల పక్షిపాతినని కార్మిక చట్టాలు మరింత మెరుగుపరుస్తానని ఎన్నో ప్రగల్భాలు పలికిన మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు గడచిన తొమ్మిది సంవత్సరాలలో కార్మికుల పోరాటం ద్వారా సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కాలరాస్తూ కనీసం తమ హక్కులను సాధించుకోవడానికి కర్మాగారాల్లో యూనియన్లు పెట్టుకోవడానికి కూడా అవకాశం లేకుండా కార్మికులపై ఉక్కు పాదం మోపుతున్న నరేంద్ర మోడీని దించడానికి కార్మికులంతా ఐక్యమై మోదిని గద్దించడంలో కార్మికుల ప్రముఖ పాత్ర పోషించాలని పిలుపు నిచ్చారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర సరుకులు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెట్టింపు స్థాయిలో పెరిగాయని దీని ద్వారా దేశ ప్రజలు అల్లాడుతున్నారని మోడీ పరిపాలన ప్రశ్నించే వారందరని రకరకాల కేసుల పేరుతో వ్యక్తిగత దాడుల ద్వారా ఈడిని ఉపయోగించి భయ భ్రాంతులకు గురిచేసి తమ వైపుకు తిప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. మోడీ పరిపాలన ప్రశ్నించిన గౌరీ లంకేష్ ని ఇంటికెళ్లి మరి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కాల్చి చంపారని, మహారాష్ట్రలో గోవింద్ పన్సారే అనే సామాజిక కార్యకర్త తమ పరిపాలన పై పుస్తకాలు రాస్తున్నాడని వాకింగ్ చేస్తున్న సమయంలో కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల చట్టాలను కాల రాస్తున్న నరేంద్ర మోదిని గద్దె దించడంలో కార్మికులు ప్రముఖ పాత్ర పోషించాలని పిలవునిచ్చారు. ఈ కార్యక్రంలో మాజీ ఏఐవైఫ్ జిల్లా కార్యదర్శి పి.లీలా మోహన్ మార్కెట్ యార్డ్ యూనియన్ కార్యదర్శి పెంచలయ్య , వంద మందికి పైగా కార్మికులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే

విశాలాంధ్ర - కావలి: మే డే పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక లతా థియేటర్ ఎదురుగా జెండా ఎగురవేసి ఘనంగా వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది పొట్లూరి శ్రీనివాసులు, ప్రముఖులు కనుమర్ల పూడి వెంకటనారాయణ, అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, వార్డు మాజీ కౌన్సిలర్ వల్లపు పద్మా, లోక్సత్తా మాలకొండారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ సభ్యుడు ఎం.సుబ్బారెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం బాధ్యులు కృష్ణారెడ్డి, శిల్పి వెంకటేశ్వర్లు, అల్లి సాహెబ్, కాలేశా, లక్ష్మీ రావు, ఉద్దంటి శ్రీనివాసులు, పురిని కోదండం, కొండయ్య, మల్లికార్జున, నరహరి హరిబాబు, నరహరి సుబ్బారావు అధ్వర్యంలో నిర్వహించారు. పెద్ద ఎత్తున కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ హోంగార్డు లకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉద్యోగ విరమణ చేస్తున్న ఎస్ఐ పి.రామారావు , హోంగార్డు బాబూరావుకి యస్.పి. డా.కె. తిరుమలేశ్వర రెడ్డి ఆత్మీయ ఘన వీడ్కోలు పలికారు. పి రామారావు దర్గామిట్ట స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ నేడు స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. సుమారు 40 సంవత్సరాలు పోలీసు శాఖలో సేవలను అందించారు. బాబూరావు నేడు పదవీ విరమణ పొందారు. సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని, పదవీ విరమణ నగదు జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఎస్పి సూచించారు. ఎప్పుడైనా, ఎక్కడైనా ఎలాంటి అవసరం వచ్చినా అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. పిల్ల లకు తల్లిదండ్రులు దైవసమానులని, వారిని అన్ని విధాలా ఆదరిస్తూ, ప్రేమతో చూసుకోవాలన్నారు. ఆయుఆరోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా అధిక సమయం గడపాలని సూచించారు.

జిల్లాలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మేడే వేడుకల్లో ఏఐటిసి రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. నెల్లూరు నగరంలో స్టోనస్ పేట తదితర ప్రాంతాలలో ఘనంగా మేడే వేడుకలు ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యంధిక పాల్గొన్న రాష్ట్ర ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక విధానాలపై పోరాడవలసిన సమయం ఆసన్నమైందని కార్మికులంతా ఒక తాటిపై నిలబడి తమ హక్కులు కాపాడుకునేందుకు కేంద్రంలోని బిజెపి నాయకత్వం మని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించేందుకు సమా యత్తం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని మే దే అంటే కార్మికుల పండ గని అయితే నేడు కేంద్ర ప్రభుత్వం ఈ కార్మికుల పండగను కూడా కార్మికులకు ఉద్యోగులకు సెలవు ఇవ్వకుండా పనిచేయిస్తోందని ఇది మోడీ ప్రభుత్వం కార్మి కుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అంకయ్య అన్నారు. జిల్లా లో జరిగిన మే డే వేడుకలలో ఏఐటియుసి నాయకులు కే ఆంజనేయులు, వి నాగేంద్ర, మున్నా ఆదినారాయణ ముక్తియార్ పాల్గొన్నారు. నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ లో రూరల్ కార్యదర్శి చిన్న అంకయ్య, నాయకత్వంలో సిపిఐ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య ఎర్రజెండా ఎగురవేసి ఎగురవేసి మేడే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్ర మంలో చల్లనరసయ్య, పముజుల హరి పాల్గొన్నారు.

ప్రచార భేరి బహిరంగ సభ దృశ్యమాలిక

'మోడీ హటావో దేశ్ బచావో..' నినాదంతో సిపిఐ సిపిఎం దేశ వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు చేపట్టిన ప్రచార యాత్రలో నిర్వహించింది. ఈ సందర్భంగా సోమవారం నర్తకి సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిపిఐ, సిపిఎం జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ, ఎంఏ బేబీ, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, అఖిలభారత రైతు సంఘం అధ్యక్షులు రావుల వెంకయ్య . సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథులుగా బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభకు సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శి దామ అంకయ్య, మూలం రమేష్ అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ప్రసంగించారు.

మాటిచ్చి మడమ తిప్పడం జగన్ కు అలవాటే..

- జగనాసుర అంతం తథ్యం
- నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: మద్యపాన నిషేధం అని మాటిచ్చిన జగన్, మాటతప్పడమే కాక అడ్డుఅదుపులేని అడ్డగోలు ధరలకు రాష్ట్రంలో మద్యం క్రయవిక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని, కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారుల కారణంగా నేడు రాష్ట్రంలో నేరాల, హత్యల సంఖ్య గణనీయంగా పెరిగిందని, మాటిచ్చి మడమ తిప్పడం జగన్ కు అలవాటేనని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు విమర్శించారు. సోమవారం సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో జగనాసుర అవినీతి, నేర చరిత్రపై టిడిపి కార్యాలయంలో, స్థానిక టిడిపి నాయకులతో కలసి నిర్వహించిన పాత్రికేయుల సమావే శంలో జగన్ పది తలలతో ఉన్న బొమ్మను చూపుతూ, జగనాసుర అవినీతి, నేర చరిత్రలోని ఒక్కొక్క అంశాన్ని చదువుతూ, ఒక్కొక్క తల దించుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బా నాయుడు మాట్లాడుతూ జగనాసుర చరిత్రలో మొదటిగా సొంత బాబా యిని హత్య చేసిన ఘనత జగనాసురుడిదేనని అభివర్ణించారు. సిగ్గు లేకుండా తన తండ్రి మరణాన్ని వాడుకుని ఓదార్పు అన్నపేరుతో 2014 ఎన్నికలకు ముందు రాజకీయంగా ఎదగాలని ప్రయత్నించాడని విమర్శిం చారు. 2019 ఎన్నికలు వచ్చేసరికి సొంత బాబాయిని హతమార్చి మరీ తన సంకల్ప యాత్రకి నాంది పలికి తనకు శవరాజకీయాలలో ఉన్న నేర్పుని మరోసారి బయటపెట్టాడన్నారు. తన స్వార్థప్రయోజనాల కోసం కుటుంబాన్ని సైతం బలిచేసా దన్నారు. ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, మైనింగ్ మాఫియా లాంటి ఇండియాలో జరిగే అన్ని మాఫియా ల్లో తలదూర్చిన జగనాసురుడిని రాష్ట్ర ప్రజలు ఎందుకు క్షమి స్తారు? అని ప్ర శ్నిం చారు. కోట్ల రూపాయ లకు పైగా మద్యాన్ని విక్రయించి జగన్ తన జేబు నింపుకున్నాడని విమర్శించారు. రైతు వ్యతిరేకిగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి వ్యవసాయ కుటుంబాన్ని చిన్నా భిన్నం చేసిన ఘనత జగన్ దేనని తెలిపారు. ఇటీవల కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, చంద్రబాబు నాయుడు గురించి వ్యాఖ్యానిం చడం హాస్యాస్పదంగా ఉందని, చంద్రబాబు విజన్ గురించి అంతర్జాతీయ స్థాయిలో అందరికీ తెలుసని, మాట్లాడేటప్పుడు నోరు అదుపులో ఉంచుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత అమరావతి రూప శిల్పిగా చంద్రబాబు నాయుడు అందరికీ గుర్తుండి పోయారని, ఆయన్ని విమర్శించే స్థాయి నీది కాదని ఎమ్మెల్యే ని హెచ్చ రించారు. ఆంధ్ర రాష్ట్రంలో చుక్కల భూమి సమస్య గత 100 సంవత్స రాల నుంచి ఉందని, ఇప్పటిది కాదని, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే కు పరిష్కరించే అర్హత ఉన్నప్పటికీ, గమ్మునగా ఎందుకు ఉన్నారు? అని ప్రశ్నించారు. అభివృద్ధిపై చర్చకు ఏ క్షణమైనా సిద్ధంగా ఉన్నానని, ఎమ్మెల్యేకు ధైర్యం ఉంటే సవాల్ స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, పట్టణ ఉపాధ్యక్షు డు గుత్తికొండ కిషోర్ బాబు, నాయకులు యేగూరి చంద్ర శేఖర్ పా ల్గొన్నారు.

మన బడి- నాడు నేడు రెండో విడత పనులు నాణ్యతతో పూర్తిచేయాలి

-ఎంపీడీవోలు, ఎంఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి కలెక్టర్ యం. హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆర్. కుర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా విద్య శాఖాధికారి గంగా భవాని లతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై నాడు నేడు రెండో విడత పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ, జిల్లాలో నాడు నేడు రెండో విడత కింద చేపట్టిన అభివృద్ధి పనులను ఈ వేసవి సెలవు లు ముగిసే నాటికి యుద్ధ ప్రాదిపదికన నాణ్యతా ప్రమాణాల మేరకు పూర్తి చేయాలని స్పష్టం చేసారు. జిల్లాలో చేప డుతున్న నాడు నేడు పనుల పురోగతిపై క్షేత్ర స్థాయి లో ఎంపీడీవో లు, ఎంఈఓలు, ఆయా శాఖల ఇంజ నీరింగ్ అధి కారులు ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. పనుల నిర్వహణలో అలసత్వం వహించిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. మండల స్థాయి లో ఎం.పి.డి.ఓ లు, ఎం.ఈ.ఓలు, ఇంజనీరింగ్ అధికారి పాఠశా లల వారిగా రోజువారీగా చేపట్టాల్సిన పనులపై కార్యాచరణ ప్రణాళి క లను రూపొం దించుకొని, అందుకనుగుణంగా పనులు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మనబడి నాడు నేడు రెండవ దశలో భాగంగా మంజూరైన తరగతి గదులు, టాయిలెట్లు, కిచెన్ షెడ్స్, మేజర్, మైనర్ రిపేర్లు, డ్రింకింగ్ వాటర్, ఫర్నిచర్ మొదలైన అరురకాల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన గడువులోగా పూర్తీ చేయాలన్నారు. జిల్లాలో కొడవలూరు, ఏ.ఎస్.పేట, సైదాపురం, ఇందు కూరు పేట, కలిగిరి తదితర మండలాల్లో జరుగుచున్న నాడు నేడు పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వచ్చే వారానికి పనుల పురోగతి సాధించా లని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పూర్తి బాధ్యత వహించి పనులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి రోజు పని జరుగుతున్న పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీ లించాలన్నారు. జిల్లాలో నాడు నేడు కింద జరు గుతు న్న పనుల పురోగతిని పరిశీలించేందుకు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి గారు ఈ వారంలో జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎం.పి.డి.ఓ లు, ఎం.ఈ.ఓలు, ఇంజనీరింగ్ అధికారులు పనుల పురోగతిపై రోజు వారీ సమీక్షించుకొని పాఠశా లలు ప్రారంభం నాటికి పూర్తీ అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్. ఎస్ఈ లు అశోక్ కుమార్, రంగ వర ప్రసాద్, ఐటిడిఏ పిఓ మందా రాణి, ఐసిడిఎస్ పిడి సౌజన్య పాల్గొన్నారు.

అనుమసముద్రం లో మామిడి తోట నరికివేత

-15 ఏళ్ల నాటి చెట్లు
-31 చెట్లు కుత్రిమ రంపంతో కోత
-లబోదిబో మంటున్న మహిళ రైతు
-పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర -అనుమసముద్రంపేట: అష్ట కష్టాలు పడి15 ఏళ్లుగా పెట్టు బడులు పెట్టి పెంచి పోషించుకొని, వాటినే జీవనాధారంగా నమ్ముకొని ఉన్న మామిడి చెట్లను నిర్దాక్షణంగా కుత్రిమరం పాలతో కోత కోసి నేలపాలు చేసి తమను ఇబ్బందులు పెట్టారని బాధిత మహిళ రైతు మద్దు జ్యోత్స్న ఆవేదన వ్యక్తం చేశారు. నరికి వేసిన చెట్ల వద్ద బోరు న విలపిస్తూ కంటతడి పెట్టుకున్నారు. ఆ మేరకు వారు ఏఎస్పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు..ఏఎస్ పేట మండలం అనుమసముద్రంలో సర్వేనెంబర్ లో 15 ఏళ్ల క్రితం మద్దు జ్యోత్స్న మామిడి చెట్లను ప్రభుత్వ సహకారంతో సాగు చేశారు. కష్టనష్టాల కోర్చి చెట్లకు పెట్టుబడి పెట్టి పెంచుకున్నామని తెలిపారు. మామిడి కాయలు కాస్తున్న చెట్లను రాక్షసంగా మొద ళ్లను రంపాలతో కోసివేసి నష్టపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఎస్ పేటకు చెందిన వారు గత కొంతకాలంగా తాము సాగు చేసిన చెట్లు వారి వని తమతో గొడవ పడుతున్నారని తెలిపారు. వాళ్లే ఈ దుర్మార్గానికి పాల్పడి ఉంటారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఏఎస్పేట ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో వెళ్లి చెట్లు నరికిన ప్రాంతాన్ని పరిశీ లించారు. బాధితుల నుంచి వివరాలు సేకరించి ఆ మేరకు కేసు నమోదు చేశారు. రైతు ఫిర్యాదుతో శ్రీనివాసులు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేస్తున్నారు.

పార్టీ కోసం కలిసి పని చేద్దాం: మాజీ ఎమ్మెల్యే బొల్లినేని

విశాలాంధ్ర- ఉదయగిరి: టిడిపి కోసం గ్రూపులను విడనాడి ఐక్యమత్యంగా పార్టీ కోసం కలిసి పని చేద్దామని మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక చంచల బాబు అతిథి గృహంలో క్లస్టర్ బూత్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ట్రస్టుల పేరుతో ఎంతోమంది వచ్చి ప్రజా సేవ చేస్తూ ఉంటున్నారని వారికి మద్దతు తప్పకుండా ఇవ్వాల్సిందేనని అన్నారు. వెనకబడిన ప్రాంతం అయినా నియోజకవర్గంలో పేదలకు సహాయం చేసేందుకు ఎవరు వచ్చినా స్వాగతం పలుకుతామని అన్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉందని ఎవరికి టికెట్ వచ్చినా కలిసికట్టుగా పనిచేసే వారి విజయానికి కృషి చేయాలన్నారు గ్రామపంచాయతీ లెవల్లో ఇంకా ప్లాస్టర్ అధ్యక్షులను ఏర్పాటు చేయలేక పోయామని త్వరలో ఆ సమస్యను పరిష్కరిస్తామన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ కోసం ఒక యాప్‌ను తయారు చేశారు. అందులో పార్టీ నిర్వహిస్తున్న కార్యకలాపాలు నమోదు చేయాలని సూచిం చినప్పటికీ మండలంలో ఎవరు గ్రూపులో కారణంగా నాయకులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. 2014లో కలిసి కట్టుగా కార్యకర్తలు నాయకులు పనిచేయడం వల్ల విజయం సాధించామన్నారు. అదే స్ఫూర్తి 2019లో లేకపోవడంతో ఓటమి చవి చూశామన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని గమనించిన వారు టిడిపికి బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్న వారికి అవగాహన కల్పించలేకపోవడం బాధాకరమన్నారు. క్లస్టర్ బూత్ లెవెల్ లో కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర కార్యవర్గ నిర్వాహ కార్యదర్శి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ టిడిపి ఏర్పాటు చేసిన ప్రజా యాప్ ద్వారా ఓటర్ల పరిశీలన ఓటర్లను బూతులకు తరలించే కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్టీ చేసే ప్రతి కార్యక్రమాన్ని యాప్ లో నమోదు చేయాలన్నారు. క్లస్టర్ కన్వీనర్లు బూత్ కన్వీనర్లు పదవులు చాలా బాధ్యతతో కూడినవని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న మైనార్టీ నాయకులు షేక్ రియాజ్ మాజీ మండల కన్వీనర్లు బొజ్జ నరసింహులు వెంకటస్వామి మహబూబ్ బాషా షేక్ కాంసా సయ్యసంధాని శివ క్లస్టర్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రసా భాసగా టిడిపి సమావేశం

విశాలాంధ్ర- ఉదయగిరి: టిడిపి క్లస్టర్ కన్వీనర్ల సమావేశం రసాభా సాగా సోమవారం ముగిసింది మాజీ ఏఎంసీ చైర్మన్ మండల కన్వీనర్ మనేటి వెంకట్రెడ్డిని టిడిపి నుంచి గతంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాటుపడు తున్నారని ఆయన్ను సస్పెండ్ చేసిన విషయం విదితమే. మళ్లీ ఆయన టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారని తెలిసి మండల టిడిపి కార్యకర్తలు వ్యతిరేకించే వ్యతిరేకించడంతో సమావేశంలో రెండు గ్రూపుల మధ్య వేడి వాడి వాగ్వివాదం జరిగిం ది. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు చంచల బాబు యాదవ్ పలువురు మండల నాయకులు సద్ది చెప్పడంతో వివాదం ముగిసింది.

'స్పందన' అర్జీదారులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - కావలి: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో స్పందన అర్జీదారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డీవో వి.కె.శీనా నాయక్ సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డుతూ ఇకపై ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు రెడ్ క్రాస్ ద్వారా మజ్జిగ పంపిణీ చేస్తామని అన్నారు. రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ సూచనల మేరకు అన్నీ కలెక్టర్ కార్యాలయాల వద్ద స్పందన అర్జీదారులకు మజ్జిగ, భోజనం లేదా అల్పాహారం అందజేస్తున్నారని, ఆ స్ఫూర్తితో, రాష్ట్రం లోనే మొదటిసారిగా డివిజన్ కేంద్రంలో కూడా ఈ కార్యక్రమాన్ని కావలిలో ప్రారంభించినట్లు తెలిపారు. వచ్చే వారంనుండి దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారులకు భోజన పొట్లాలను కూడా పంపి ణి చేస్తామని అన్నారు. మజ్జిగ దాత ఓరుగంటి వెంకటేశ్వర్లు ను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్, సభ్యులు పి.కొండల రావు, కూరపాటి కృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన పరిష్కారాలు వేగవంతంగా అందించాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు వేగవంతంగా పరిష్కారాలు అందిం చాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన 10 ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం - 3, హౌసింగ్ ఫర్ ఆల్ - 4, టౌన్ ప్లానింగ్ - 2, సి సెక్షన్ కు సంభందించి 1 ఫిర్యాదును కమిషనర్ స్వీకరించారు.అనంతరం ప్రజలనుంచి నేరుగా అర్జీలను కమిషనర్ స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. సమస్యలకు పరిష్కారం అందించిన తర్వాత సంబంధిత ఫిర్యాదుదారునికి మెసేజ్ వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు. సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంభందించి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, గడువులోపు అన్ని సమస్యలకు పరిష్కారం అందించాలని ఆదేశించారు. 2/1 సచివాలయం అడ్మిన్ కార్యదర్శి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందున షో కాజ్ నోటీసు జారీ చెయ్యాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఫిర్యాదులపై ప్రత్యక్షంగా ఫీల్డ్ విజిట్ చేస్తానని, సమస్యలు పరిష్కరించని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ.పి సేవా పోర్టల్ లో ఉన్న సాంకేతిక సమస్యలను నేరుగా తనకు వివరిస్తే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అందించేందుకు కృషి చేస్తానని కమిషనర్ వెల్లడించారు. స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులు తమ విభాగాల పనితీరును మెరుగుపరిచేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.అన్ని డివిజనుల్లో జనావాసాల మధ్య సంచరిస్తున్న పందులు, ప్రమాదకరంగా మారిన వీధి కుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను కమిషనర్ ఆదేశించారు. వీధి దీపాలు అవసరమైన అన్ని ప్రాంతాల్లో సౌకర్యం కల్పించాలని, చెడిపోయిన దీపాల స్థానంలో నూతన దీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్యలకు పారదర్శకమైన పరిష్కా రాన్ని, సూచించిన గడువులోపు అందించేందుకు అన్ని విభాగాల అధికారులు కృషి చేయాలని కమిషనర్ కోరారు.

జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధికి సన్మానం

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి మరియు పార్టీ అంతర్గత క్రమశిక్షణ నిర్వహణ బాధ్యులు గా నియ మితులైన వేములపాటి అజయ కుమార్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నెల్లూరు లోని మినీబైపాస్ , అన్నమయ్య సర్కిల్ వద్ద తేజేస్వి గ్రాండ్ లో జనసేన శ్రేణులు, చిరంజీవి యువత శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు.

కుళాయి కనెక్షన్ కావాలంటే రూ.22వేలు ఇవ్వాలట!

- ఓ ఫిట్టర్ బహిరంగ డిమాండ్
- స్పందనలో బాధితుడు ఫిర్యాదు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు కార్పొరేషన్ లో ప్రతి పనికి ఒక రేటు చొప్పున వసూలు చేస్తున్నారు. దొరికిన వాడే దొంగగా దొరకని వారు దొరల్లా చలామణి అవుతున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంలో కొళాయి కనెక్షన్లు ఇచ్చే ఫిట్టర్ ల దోపిడీకి అంతులేకుండా పోయింది. ఇందుకు నెల్లూరు నగరం ముత్యాల పాలెం ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ఫిట్టర్ రమేష్ కమీషన్ల దందా బాగోతమే ఉదాహరణ. ముత్యాల పాలెం ప్రాంతానికి చెందిన కే మహేష్ అనే వ్యక్తి ఆ ప్రాంత ఫిట్టర్ రమేష్ లంచాల బాగోతంపై సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు తో పాటు ఫిట్టర్ రమేష్ తో ఫిర్యాదు దారుడు చేసిన ఫోన్ సంభాషణ రికార్డును కూడా జతపరిచాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మహేష్ ముత్యాల పాలెం లో తన ఇంటి కి కొళాయి కనెక్షన్ కోసం సచివా లయంలో దరఖాస్తు చేసుకున్నాడు. కనెక్షన్ కోసం చెల్లించాల్సిన రుసుము రూ.12,840 చెల్లించాడు. ఆ ప్రాంత ఫిట్టర్ అయిన రమేష్ తో తాను చెల్లించిన చలానా ఇతర విషయాల మాట్లాడి కొళాయి కనెక్షన్ ఇవ్వాల్సిందిగా కోరాడు. దాంతో రమేష్ కొళాయి కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న మహేష్ తో బేరసారాలు ప్రారంభించాడు. 22 వేల రూపాయలు ఇస్తే మొత్తం తానే తీసుకొచ్చి బిగిస్తానని మీకు ఎలాంటి సం బం ధం ఉండ దని చెప్పా డు. అయితే మహేష్ అంత చెల్లిం చుకో లేనని చెప్పా డు. రోడ్డు కట్టరు, పైపులు కుళాయి సామాన్లు కూలీలు అంతా మీరు ఖర్చు పెట్టుకుని నాకు పదివేల రూపాయలు ఇస్తే కొళాయి కనెక్షన్ ఇస్తానంటూ బేరాలు ప్రారంభించాడు. ఈ మొత్తం సంభాషణ ఫిర్యాదు దారుడు మహేష్ తన ఫోన్లో రికార్డు చేసి సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిట్టర్ రమేష్ పై లిఖిత పూర్వ కంగా ఫిర్యాదు చేశాడు. ఇంత భారీ మొత్తంలో కార్పొరేషన్ సిబ్బం ది డిమాండ్ చేస్తుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై కమిషనర్ వికాస్ పూర్తిస్థాయి దర్యాప్తుకు ఆదేశించారు.

ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మేడే సందర్భంగా నగరంలోని 2,50,52,54, పొదలకూరు ఇండస్ట్రియల్ ఏరియా పలు డివిజన్లో, జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్ ఆవిష్కరించారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తోందని, కార్మికులు అందరూ ఏకమై కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు పోరాటాలకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు షానవాస్, అజీజ్, గోపాల్, మున్నా, వెంకటేశ్వర్లు, అహ్మద్, గౌస్, జలీల్, ముస్తాక్, కరీముల్లా, మధు, సుల్తాన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు నగరంలో 138వ అంతర్జాతీయ కార్మికదినోత్సవం మేడే సందర్భంగా ఏఐఎఫ్టీయు (న్యూ), సిపిఐ (ఎం ఎల్) ల ఆధ్వర్యంలో జనశక్తి నగర్ లో మే డే జెండా ను సీనియర్ కార్మిక నాయకులు ఏ. కృష్ణా రెడ్డి ఎగర వేశారు. జి వి ఆర్ కాలేజీ సెంటర్ లోని సింహపురి ఆటో డ్రైవ ర్స్ యూనియన్ ఆటో స్టాండ్ లో మే డే జెండా ను ఏఐఎఫ్టీయు న్యూ నాయకులు పి. యనాదయ్య ఆవిష్కరించారు. అనంతరం సండే మార్కెట్ కమిటీ ఆధ్వర్యలో సండే మార్కెట్ వద్ద ఏఐఎఫ్టీయు న్యూ మే డే జెండా ను సండే మార్కెట్ కమిటీ కార్యదర్శి సెంథిల్ కుమార్ ఎగుర వేశారు. అనంతరం సండే మార్కెట్ నుండి మే డే ప్రదర్శన మొదలై గాంధీ బొమ్మ, ఏ సీ బొమ్మ , కనక మహల్ సెంటర్ ల మీద గా సాగి ట్రంక్ రోడ్డు లోని గాంధీ బొమ్మ వద్ద ముగిసింది. గాంధీ బొమ్మ వద్ద సండే మార్కెట్ కమిటీ మాజీ కార్యదర్శి సర్వనన్ అధ్యక్షత న మేడే ముగింపు సభ జరిగింది. మేడే సభ నుద్దేశించి ఏఐఎఫ్టీ యు న్యూ రాష్ట్ర కార్యదర్శి జె. కిషోర్ బాబు, ఏ ఐ ఎఫ్ టీ యు న్యూ జిల్లా నాయకులు ఎల్. లక్ష్మి రెడ్డి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాల సంఘం, ప్రజా కళాకారులు మే డే పాటలను ఆలపించారు.

విశాలాంధ్ర- మనుబోలు: మండల కేంద్రమైన మనుబోల్లో మే డే సందర్భంగా ఆటో స్టాండ్ కార్మికులు ఆటో ర్యాలీ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు రమేష్ మాట్లాడుతూ పోరాటాలతో సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరా స్తున్న బిజేపీ ప్రభుత్వ విధానాలను కార్మికులంతా ఏకమై తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. అనంతరం 400 మందికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆటో స్టాండ్ కార్మికులు పాలెపు శివ, రమణయ్య ,రమేష్, పెంచలయ్య, వెంకటేష్ పా ల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎన్నెన్నో త్యాగాలు ఎన్నో బలిదానాలతో సాధించుకున్న కార్మిక హక్కులు నేటి ప్రభుత్వాలు హరిస్తున్నాయని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు అన్నారు. 137 వ మే డే సందర్భం గా కందుకూరు పట్టణంలో పలు ప్రాంతాలలో సిపిఐ, ఏఐటియుసి పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి బాలకోటయ్య, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, సిపిఐ సీనియర్ నాయకులు డి ఆదినారాయణ, ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ప్రశాంతి నగర్ శాఖ కార్యదర్శి నత్తా రామారావు, మల్యాద్రి అధ్యక్షుడు సుధాకర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ నజీర్ కోశాధికారి నీలిశెట్టి నరసయ్య, ఉపాధ్యక్షుడు జిలాని స్వర్ణకార కార్మిక సంఘం నాయకులు బొల్లోజుల బాల బ్రహ్మాచారి, ఏఐవైఎఫ్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బొల్లోజుల మణికంఠ, టైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్బారావు, పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రవి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రవణమ్మ, నాయకులు శేషమ్మ, నాగేశ్వరరావు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాము, రామ్మూర్తి, రాజు, సుబ్బారావు ,బాబురావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఆర్టీసి డిపో ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటి ఆధ్వర్యంలో సోమవారం మేడే సందర్భంగా రాపూరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వ ద్ద , జెండా ఆవిష్కరించి, మేడే వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రీజనల్ బాధ్యులు కే.ఎస్.వాసులు, డిపో అధ్యక్ష కార్యదర్శులు, గ్యారేజ్ కార్యదర్శి కేసి వెంకట య్య,డిపో చీఫ్ అడ్వైజర్ రామ్మూర్తి నాయుడు, టీఎస్ రావు, పి. సంపూర్ణ , సి హెచ్ ప్రసాద్ పా ల్గొన్నారు.

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రపంచ కార్మిక దినోత్స వం మే డే సందర్భంగా ముత్తుకూరు లోని సిపిఐ కార్యాలయం వద్ద సర్వేపల్లి నియోజకవర్గ కార్యదర్శి కొమారి నందయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మేడే విశిష్టతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాకి వెంకట శేషయ్య, వెంకట రమణయ్య లు పాల్గొ న్నారు.ముత్తుకూరు మత్స్య కళాశాలలో ఆంధ్రప్రదే శ్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు ఏర్పాటుచేసిన మేడే కేకును డీన్ ఆఫ్ ఫిషరీస్ డీన్ రవీంద్ర కుమార్ రెడ్డి, కళాశాల అసోసియేట్ డీన్ రామలింగయ్యలు కేక్ కట్ చేసి కార్మికులకు పంపిణీ చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ యూనియన్ గౌరవాధ్యక్షులుబాదురు కృష్ణమోహన్, ఎల్. రవి,కార్మికుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ ఫిషరీస్ కళాశాల గౌరవాధ్యక్షులు బి. కృష్ణమోహన్, రవి, కళాశాల అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ధనపాల్ , బాలసుబ్రమణ్యం , యస్. మాధవన్ , ఆర్.ఆర్ అనుపమ,కె .మాధవి , త్రివేణి , విజయకుమార్, ఆనంద్ ప్రసాద్ , ప్రభంజన్ కుమార్ రెడ్డి, మమత , శ్రీవిద్య , ప్రవీణ్ కుమార్ , రమ్య , రజిని , తిరుమలమ్మ పాలెం, ఎగువమిట్ట కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మర్రిపాడు: మేడే వేడుకలను మర్రిపాడు లో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో మండల రైతు సంఘం మండల కార్యదర్శి గంగినేని నారాయణ జెండాను ఎగురవేసి అందరికి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో మిగులు భూములను గుర్తించి భూపోరాటం చేసి భూమి లేని నిరుపేదలకు అందించేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. భూస్వాముల అధీనం లో వందల ఎకరాలు భూములు ఉన్నాయని భూములు లేనివారు మాకు భూములు చూపించి పట్టాలు మంజూరు చేయాలని అధికారులు చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదన్నారు. సిపిఐనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమా నికి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా సంతృప్తికర స్థాయిలో నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ యం హరినారాయణన్, అధికారులను ఆదేశించారు. సోమవారం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ లోని తిక్కన భవన ప్రాంగణంలో కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ లతో కలిసి స్పందన నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనకు అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా సంతృప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న స్పందన కార్యక్రమంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకుండా జవాబుదారి తనంతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి.చిరంజీవి, మెప్మా, గృహ నిర్మాణసంస్థ, ఐసిడిఎస్ పీడీలు రవీంద్ర, వెంకట దాసు, సౌజన్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు పెంచలయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి గంగాభవాని, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర రావు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనకదుర్గాభవాని, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నాసిరకంగా ఉపాధి హామీ పనులు

- చేసేది గోరంత రాసేది కొండంత
- డిమాండ్ లో చాంతాడంత పేర్లు
- పనికి కొద్ది మంది హాజరు.. మస్టర్ లో అందరికి హాజరు
- క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ లోపం
- కన్నెత్తిచూడని క్వాలిటీ కంట్రోల్ అధికారులు
- ఉపాధిలో అంత రహస్యమే

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ఉపాధి హామీ పథకంలో భాగం గా జరుగుతున్న పనులలో సిబ్బంది భారీ అవినీతి కి పాల్పడుతున్నట్లు ఎన్నో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అందుకు ఉదాహరణగా గతంలో ఇక్కడ పనిచేసిన ఎపిఓ, ఇంచార్జి ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్ కూడా సస్పెండ్ అయిన ఘటన లు జరిగాయి.అయినా కూడా మండలంలో ఉపాధి హామీ లో పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు పని చేస్తున్న సిబ్బంది పనితీరు మెరుగు పడకపోవడం పై సర్వత్రా విమర్శలు వ్య క్తమవుతున్నాయి. పనికి సంబంధించిన పని దగ్గర కొలతల ఆధారంగా కూలీలకు వేతనం రాయాల్సి ఉండగా అందుకు విరు ద్ధంగా ఎక్కువ మొత్తంలో పని కి రాని వారి పేర్లు పై కూడా పే ఆర్డర్ లో నమోదు చేయడం తో అసలైన లబ్ధిదారులు నష్ట పోవడం జరుగుతున్న సంబం ధిత అధికారులు ఉపాధి హా మీ పనులును క్షేత్ర స్థాయిలో పరిశీలించక పోవడం వల్ల అస లైన లబ్ధిదారులు నష్టపోవడం జరుగుతుంది. మండల కేంద్రం లోని రాపూరు పంచాయతి పరి ధిలోని కొన్ని గ్రామాలలో చెక్ డ్యాం పనులలో బారీ అవినీతి జరిగినట్లు కొంతమంది ఆరోపి స్తున్నప్పటికీ సంబంధిత అధి కారులు తనిఖీలు నిర్వహించక పోవడంపై పలు అనుమానాలకు తావిస్తున్నాయి.

వ్యాపార వ్యవ హారాల లో ఉన్న వ్యక్తుల పేర్లపై కూడా ఉపాధి హామీ పనులకు హాజరైనట్లు ఉపాధి హామీ వెబ్సైట్ లో దర్శనమవ దంతో అసలైన లబ్ధిదారులు ఏమిటి ఈ వింతని ఆశ్చర్య పోతున్నా రు. జిల్లా అధికారులు మండలంలో 2022-2023 ఆర్థిక సంవత్సరం లో భాగంగా 2023 సంవత్సరానికి సంబంధించి ఫిబ్రవరి, మార్చి నెలలో జరిగిన పనులను నిష్పక్షపాతంగా విచా రణ జరిపితే మండలం లో భారీ అవినీతి వెలికి తీసిన ట్లు అవుతుందని ప్రజలు, మేధావులు కోరుకుంటున్నారు.

బండేపల్లిలో డ్రోన్‌తో రీ సర్వే

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం లోని బండేపల్లి గ్రామంలో సోమవారం డ్రోన్ తోరీ సర్వే చేశామని, మండలంలో ఇప్పటికే 14 గ్రామాలు సర్వే పూర్తి చేశామని మిగిలిన గ్రామాలు త్వరలో పూర్తి చేస్తామని మండల సర్వేర్ గోపికృష్ణ తెలిపారు. ఈ సర్వే డిటి శ్రీకాంత్ రెడ్డి, విఆర్ఓ అఖిల్ , సచివాలయం సర్వేర్, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారంతో జగనన్న భూ రక్షక కార్యక్రమంలో భాగంగా బండేపల్లి రెవెన్యూ లో సర్వే ఆఫ్ ఇండియా టీమ్, , మనుబోలు సర్వే బృందం వారి సహకారం తో ఆవుల తులసి రామ్ యాదవ్ జట్లకొండూరు వైస్ ప్రసిడెంట్ ఆధ్వర్యంలో,గ్రామంలో లోని రైతుల సమక్షంలో భూములు రీ సర్వే చేశారు. జగన్ అన్న ప్రవేశ పెట్టిన ఈ పథకం ప్రతి రైతుకు చాలా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో సచివాలయం కన్వీనర్ ఆవుల జగదీష్ యాదవ్, పల్లంరెడ్డి రాజా రెడ్డి, కట్టుమూరి శ్రీనివాసులు, వార్డు మెంబర్ బధిపూడి సురేష్, ఈపూరు రవీంద్ర, ఆవుల భాస్కర్ యాదవ్, రవీంద్ర రెడ్డి, ఏడుకొండలు, గృహసారధి కోయి రమేష్, మేకల రాజు గోపాల్, చినోడు, పెంచలయ్య, కోటి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీలో నెల్లూరు నరసయ్య చేరిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: లోక్ సత్తా సీనియర్ నాయకులు నెల్లూరు నరసయ్య సోమవారం ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో ఈ మేరకు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు గుర్రంకొండ సర్దార్, ఉపాధ్యక్షులు షేక్ ఉస్మాన్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ తదితర నాయకుల సమక్షంలో నరసయ్య పార్టీలో చేరి సభ్యత్వాన్ని పొందారు. నరసయ్య గత 2019 ఎన్నికలలో లోకాసత్త పార్టీ కోవూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేశారు నరసయ్య. రైతు సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షునిగా చురుగ్గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా అధ్యక్షులు గుర్రంకొండ సర్దార్ ఉపాధ్యక్షులు ఉస్మాన్ , మహిళ అధ్యక్షురాలు జయమ్మ మాట్లా డుతూ నెల్లూరు నరసయ్య తమ పార్టీలో చేరినందున పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆశభావం వ్యక్తం చేశారు.

ఎంఎల్ఏకు ముస్లిం సోదరుల ధన్యవాదాలు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ నడిబొడ్డులో ఏర్పాటుచేసిన మద్యం దుకాణం వలన దుకాణదారులకు మహిళలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ముఖ్యంగా ముస్లింల నివాస గృహాల సమీపంలో ఉండడంతో మహిళలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. దానిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సోమవారం ఆ దుకాణాన్ని మరోచోటికి మార్పించాడు. దాంతో సంతోషం వ్యక్తం చేసిన ముస్లింలు కావలి లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. సమస్య పట్ల తమకు అండగా ఉన్న మండల వైసీపీ కన్వీనర్ వీర రఘు కు కూడా వారు ధన్యవాదాలు తెలిపారు.

అట్టహాసంగా భీమవరం సొసైటీ ఛైర్మన్ పదవీ ప్రమాణ శ్రీకారం

విశాలాంధ్ర-మర్రిపాడు: పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకొని, పార్టీని అంటిపెట్టుకొని పార్టీ కోసం శ్రమించే సామాన్య కార్యకర్తల నుండి నాయకులు వరకు వారి కష్టాలను గుర్తించి వారికి మహోన్నతమైన పదవులను కట్టబెట్టడంతో మేకపాటి కుటుంబీకుల తర్వాతే ఎవరైనా.. అనడం లో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. వివరాల్లోకెళితే మర్రిపాడు మండలంలో వైసీపీ ఆవిర్భావం నుండి పార్టీని నమ్ముకొని నిస్వార్థంగా పార్టీ కోసం తన శక్తి మేరకు శ్రమించిన యువ నాయకుడు సోమల మాధవ రెడ్డికి ఎట్టకేలకు మాజీ నెల్లూరు పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి ఆశీస్సులతో ఆయన తనయుడు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు భీమవరం సొసైటీ చైర్మన్ పదవి వరించింది. ఈ సందర్భంగా సోమవారం మర్రిపాడు మండల కేంద్రంలో గల అభయాం జనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయం నుండి సొసైటీ కార్యాలయం వరకు కార్యకర్తల, వైసీపీ నాయకులతో ర్యాలీగా బాణాసంచాల నడుమ వచ్చి వైసీపీ కార్యకర్తలు, నాయకులు, ముఖ్య నేతల సమక్షంలో సొసైటీ కార్యాలయం లో భీమవరం సొసైటీ చైర్మన్ గా పదవీ శ్రీకారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు వైసీపీ కన్వీనర్ బొర్రా వెంకట సుబ్బారెడ్డి జే సి ఎస్ మండల కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసులు నాయుడు, ముట్టుకుందు లక్ష్మీరెడ్డి,ఎపిలగుంట ఎంపిటీసీ హజరత్ రెడ్డి, కే. కొండారెడ్డి, దుద్దు గుంట జయరామిరెడ్డి,గంగినేనిబాబు,ఒంగోలు శ్రీనివాసులు రెడ్డి,సర్పంచులు, ఎంపీటీసీ లు, వైసిపి ముఖ్య నేతలు నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఏఎస్పేట దర్గాను సందర్శించిన బిఎస్సార్ తనయుడు

- దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు
- ఆశీస్సులు అందజేసిన పూజారులు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట లోని హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాను ఇంగ్లాండ్ లో పనిచేస్తున్న ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ బొమ్మిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం దర్గాను దర్శించుకున్నారు. వైద్యవృత్తిలో ప్రముఖ న్యూరో సర్జన్ గా ఇంగ్లాండ్లో ప్రముఖ వైద్యులుగా రాజేంద్రనాథ్ రెడ్డి పనిచేస్తున్నారు. ఇటీవల తన తండ్రి ఆత్మకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ప్రముఖ వైద్యులు స్వర్గీయ డాక్టర్ బి సుందరరామిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఇంగ్లాండ్ నుంచి వచ్చారు. ఏఎస్ పేట మండల కేంద్రంలో వెలసి ఉన్న హజరత్ అమ్మాజీల సమాధులను దర్శిం చుకున్నారు. గలేఫులు పూల దుప్పట్లు కప్పారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజరత్ వారి దర్గా వద్ద ప్రశాంత వాతావరణం ఉందన్నారు. తన చిన్నతనంలో సైతం ఏఎస్పేట దర్గాకు వచ్చి వెళ్ళేవాడినని తెలిపారు. దర్గాలో దర్గా పూజారులు ఆయనకి హజ్రత్ వారి శేష వస్త్రం అందజేశారు. హజరత్ అమ్మాజీల ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు విశ్రాంత ఉపాధ్యాయులు సాధిక్ హుస్సేన్, డాక్టర్ ఖాజా మియా, దర్గా సిబ్బంది పాల్గొన్నారు.

సమాజాన్ని చైతన్య పరిచి మేల్కొల్పేది పాటలే..

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సమా జాన్ని చైతన్య పరిచి ప్రజలను మేల్కొల్పేది పాటలు మాత్రమే అని సంకీర్తనకళా సమితి వ్యవస్థాపక అధ్య క్షు లు ఎవిఎస్ కృష్ణమోహన్ అన్నారు. సోమవారం సుస్వర మ్యాజిక్ వరల్డ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ స్వతంత్ర ఉద్యమం, సామాజిక ఉద్యమాలలో గాయకులు పోషిం చిన పాత్ర మరచి పోలేనిదని, ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం లో గాయ కులే ప్రముఖంగా ఉన్నారన్నారు. ఔత్సాహిక గాయకు లను ప్రోత్స హించి, వారికి అవకాశం కల్పించేందుకు సంకీర్తన కళాసమితి, సుస్వర ఆర్కెస్ట్రా విశిష్టంగా కృషి చేస్తున్నాయని ఆయన అభినందిం చారు. జిల్లాలోని నూతన గాయనీ గాయకులను పరిచయం చేసేందుకు పాటల పల్లకి కార్యక్రమాన్ని మే 7 వ తేదీన టౌన్ హాల్‌లో చేశామని, 56 మందికి పైగా కళాకారులు పాల్గొం టున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సేవాభూషణ్ కొండూరు హరినారాయణ రెడ్డికి హంస నంది పురస్కారం, రమాదేవికి సేవామూర్తి బిరుదు ప్రదానం, సేవారత్న చప్పిడి జనార్ధన్ రెడ్డి కి ఘన సన్మానమని తెలుపుతూ నెల్లూరు టౌన్ హాలులో మే7న జరిగే కార్యక్రమానికి నెల్లూరు సంగీత అభిమానులు విచ్చేసి, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జయప్రకాశ్ , రాజశేఖర్ , దారా సురేష్, గుంటూరు ప్రసాద్ , పెంచల రెడ్డి , విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నారా లోకేష్ పాదయాత్రలో కాకర్ల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో టిడిపి యువ నేత నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు లోకేష్ బాబుతో కలసి నడిచారు. పాదయాత్ర ముగిసే వరకు ఆయన వెన్నంటి ఉన్నారు. పాదయాత్ర మధ్యాహ్న విరామ సమయంలోను, పాదయాత్ర ముగిసిన తరువాత యువనేత లోకేష్ బాబుతో కాకర్ల సురేష్ ప్రత్యేకం గా భేటీ అయ్యారు. కీలక అంశాలపై చర్చించారు. ఎమ్మిగనూరులో జరిగిన బహిరంగ సభలో కాకర్ల పాల్గొన్నారు. జలదంకి మండలంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ చేస్తున్న సేవలను పార్టీలకు అతీతంగా ప్రజలు మెచ్చు కుంటున్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-ముత్తుకూరు: వేసవిలో ఎండలు మండిపోతున్నడంతో మండల వైసీపీ కన్వీనర్ మెట్ట విష్ణు వర్ధన్ రెడ్డి ముత్తుకూరు బస్టాండ్ సెంటర్‌లో మంచి నీటి చలివేంద్రం సోమవా రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చిపోయే వారు మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఎండలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, పడమటి గాలులు కూడా ప్రారంభమయ్యాయని, ప్రజలు సాధ్యమై నంత వరకు మధ్యాహ్న సమయంలో బయట తిరగవద్దు అని ఆయన తెలిపారు. తమ పార్టీ ఆధ్వర్యంలో మరి కొన్ని గ్రామాలలో కూడా మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగవరపు సుగుణ, మండల సచివాలయ గృహసారధుల అధ్యక్షులు నెల్లూరు శివప్రసాద్, సర్పంచ్ బూదూరు లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వ ర్లు, నవీద్ భాష, కృష్ణపట్నం ఉప సర్పంచ్ రాగాల వెంకటేశ్వ ర్లు, స్థానిక వైసీపీ నాయకులు గండవరపు సూరిబాబు, ముత్తుకూరు పంచాయతీ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో మేడే సంబరాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఆర్టీసి డిపో సిఐటియు యూనియన్ డిపో కమిటి ఆధ్వర్యంలో సోమవారం మేడే సందర్భం గా రాపూరు డిపో సిఐటియు యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ నాయకులు డిబికె రెడ్డి, కె భాస్కర్, బిసి అహమ్మద్, డిపో కార్యదర్శి కె.మొరళీ, డిపో అధ్యక్షుడు ఎస్ కె బాబు, డిపో ట్రజరర్ జనార్ధన్, జె.ఎస్.వాసులు ఈ ఎన్. ప్రసాద్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

పెంచలకోనలో కుండ పోత వర్షం, భక్తులకు ఇబ్బందులు

విశాలాంధ్ర-రాపూరు:పెంచల కోన బ్రహ్మోత్సవాలు మొదలైన మొదటి రోజు సాయంత్రం పెంచల కోనక్షేత్రంలో ఉరుములు, మెరుపులతో కుండ పోత వర్షం కురిసింది. రాపూరు లో కూడా అదే విధం గా వర్షం పడింది.

సమయ పాలన, ప్రజల సమస్యల పరిష్కారం ముఖ్యం
నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవు

- తహశీల్దారు సుధాకర్ రావు

విశాలాంధ్ర-లింగసముద్రం: ముఖ్యమంత్రి ఆశిస్తున్న గ్రామస్వరాజ్య మే లక్ష్యం గా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో సమయపాలంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యోగులు విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని నిర్లక్ష్యం వస్తే చర్యలు కచ్చితంగా ఉంటాయని తహశీల్దార్ సుధాకర్ రావు హెచ్చరించారు. సోమవారం టెంట్రాల గ్రామ సచివాలయాన్ని తహశీల్దార్ తనిఖీ చేశారు ఈ సంద ర్భంగా కార్యాలయంలో రికార్డులను ప్రజల అర్జీలను ఉద్యోగుల పనితీరును పరిశీలించి పలు సూచన చేశారు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి అధిక శాతం ప్రజల సమస్యలు సచివా లయా లలోనే పరిష్కారం అయ్యేలా బాధ్యత వహించాలని సూచించారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని మేడే సందర్భంగా అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయ వర్ధన్ పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై పోరాటాలకు సిద్ధం కావాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిజయవర్ధన్, ఏఐఎబి రాష్ట్ర అధ్యక్షులు చైతన్య పిలుపు నిచ్చారు. సోమవారం నెల్లూరు నగరం వనం తోపు లో ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం వద్ద మేడే స్ఫూర్తితో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగాఅల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్రకార్యదర్శి జయవర్ధన్, ఏఐఎస్‌బి రాష్ట్ర అధ్యక్షులు చైతన్య మాట్లాడుతూ త్యాగాలు, పోరాటం చేసి ప్రజానీకం సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలని బిజెపి ప్రభుత్వం విధ్వంసం చేసి ప్రైవేట్ వ్యక్తులకు శక్తులతో కట్టబెట్టే ప్రయత్నాలు ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. బిజెపి అనుసరిస్తున్న విధానాల కారణంగా పేదరికం, నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలి చావులు, రైతాంగ ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు.కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం సమూలంగా మార్పులు చేస్తుందన్నారు.రోజుకు 10 నుంచి 12 గంటల వరకు పనిచేయాలనే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి 44 కార్మిక చట్టాలని నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్పులు చేశారన్నారు. కార్మిక చట్టాలన్నీ యజమానులకు అను కూలంగా మార్పు చేసి కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధానాన్ని తీవ్రతరం చేస్తోంద న్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం తమ హక్కులను కాపాడుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌బి నాయకులు సంతోష్ , రహమతుల్లా, ఎఐఎస్‌బి నాయకులు సన్నీ, కిరణ్ పాల్గొన్నారు.

విష్ణుదేవాలయంలో పూజలు

విశాలాంధ్ర- మనుబోలు: ఏకాదశి సందర్భం గా మనుబోలు విష్ణు దేవాలయంలో సోమ వా రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత చెన్న కేశవ స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలం కరించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వార్లను దర్శించికుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంకు చల్లా బలరామయ్య, మస్తానమ్మలు ఉభయ దాతలుగా వ్యవహరించారు.

బోగోలులో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని కేఎల్ నరసింహం భవనం వద్ద సోమవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. 1886లో 8 గంటల పని విధా నానికై షికాగోలో కార్మికులు జరిపిన ప్రదర్శన తీవ్ర ఉద్రిక్తలకు దారితీసి అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని వారి త్యాగానికి గుర్తుగా మే ఒకటిన మేడే గా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు రెహనా బేగం, మండల సిపిఎం నాయకుడు తుమ్మలవెంకయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

తహశీల్దారు ఆర్ బ్రహ్మయ్య బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మండల తహశీల్దారు గా బ్రహ్మయ్య సోమవారం విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను తమ సిబ్బంది, పలువురు ఆయన ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉలవపాడు టౌన్ వి ఆర్ ఓ పీరయ్య స్వగతం పలి కారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది అంతా పారదర్శ కంగా పని చేసి రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా చూడాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.

బ్రహ్మోత్సవాల మొదటి రోజు సందడే సందడి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచల కోనలో వెలసిన పెనుశిల లక్ష్మీ నరసిం హ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు సోమ వారం గోనుపల్లి గ్రామం నుంచి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామికి ఆదివాసి చెంచుల చేత సంప్రదాయకంగా స్వామికి నార మొలతాడు, తాళిబొట్టు, వింజేటి గడ్డలు,పుట్ట తేనె స్వామికి సమర్పించగా స్వామి వారు మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో భక్తుల గోవింద నామ స్మరణలతో, భక్తజన సమూహంతో పల్లకిలో పెంచలకోన చేరారు. ఈ సందర్భంగా గోనుపల్లి గిరి జన కాలనీలో సందడే సం దడి. ఈ విషయమై గిరిజన కాల ని వాసు తెలియజేస్తూ పెంచల కోన బ్రహ్మోత్సవాలు మొదట గోనుపల్లిలోని నాలుగు గిరిజన కాలనీల్లో పండుగ వాతావరణం నెలకొంది. మొదటి రోజు గోనుపల్లిలో పెం చలస్వామి ఆలయం నుండి ఉత్సవమూ ర్తులను కోనకు తీసుకెళ్లి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. పెంచల నర సింహుడు ఈ ప్రాంత గిరిజన చెంచు వనితను పెళ్లి చేసుకోవడంతో గోనుపల్లి గిరిజనులు శ్రీవారిని అల్లుడుగా భావిస్తారు. కోనకు వెళుతూ తమ కాలనీకి చేరిన శ్రీవార్లకు అటవీ ఫలసా యాలు, అటవీ తేనే ప్రసాదాలుగా నైవైద్యం సమర్పించారు. దీంతో గ్రామంలో బ్రహ్మొత్సవా లకు ప్రాముఖ్యత ఏర్పడు తోం ది.ఇక్కడి వారందరూ బంధువు లందరినీ పిలుచుకొని పండుగ చేసుకుంటారు. గోనుపల్లి నుం చి శ్రీవార్లు వెళ్లినప్పటి నుంచి తిరిగి వచ్చేవరకు అందరూ మాంసహారం ముట్టరు, కొత్త దుస్తులు కట్టుకొని శ్రీవారిని కోనకు సాగనంపుతారు. తిరిగి 6 రోజుల తరువాత ఆదివారం పెంచలకోన నుండి అత్తగారిం టికి గోనుపల్లికి వచ్చిన శ్రీవార్ల కు గ్రామోత్సవం నిర్వహిస్తారని తెలిపారు.

మేడే సందర్భంగా చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ అంబే ద్కర్ కూడలిలో సోమవా రం మే డే సంద ర్భంగా విశ్వనాథరావుపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ గందూరి మంజుల ప్రముఖ ప్రభుత్వ వైద్యుడు కొర్ర చంద్రశేఖర్ తో కలిసి ప్రారం భించారు. చిరుతోటి కొండయ్య రాజమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షుడు బత్తలరవిచంద్ర వార్డు సభ్యుడు నిర్మల్ కుమార్, వైసీపీ నాయకుడు గందూరి శ్రీనివాసులు దాసరి సునీల్ నూరుద్దీన్ పాల్గొన్నారు.

పెంచలకోన బ్రహ్మోత్సవాలలో ఆలయ చైర్మన్, ఏసి పర్యవేక్షణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన లో వెలసిన పెనుశిలలక్ష్మీ నరసిం హస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ప్రారంభం కావడంతో మొదటి రోజు పెను శిల లక్ష్మీనరసింహ స్వామి వారి అత్తవారి ఊరు గోనుపల్లి కావ డంతో ఉదయం 6.30ని ఉత్స వ మూర్తులను ఎండ్లబండ్ల పై ఉత్సవంతో పెంచలకోనకు తీసుకు రావడం స్వామి వారి ఊంజలసేవ ప్రత్యేక కార్యక్రమా లను ఆలయ ధర్మకర్తమండలి చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు, ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధాన్ రెడ్డి, ప్రత్యక్ష పర్య వేక్షణలో భక్తులకు అన్ని సౌక ర్యాలు అందేలా ఏర్పాట్లు ను పరిశీలిస్తూ గోను పల్లి నుండి ఉత్సవంతో పాటు కాలినడక పరిశీలిస్తూ భక్తులకు ఎటు వంటి అసౌకర్యాలు జరుగకుండా సిబ్బందితో నిర్వహించారు.

మేడే సంబరాల్లో అన్నదానం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులోని ఆటో సీఐటీ యూ యూని యన్ మండల ప్రెసిడెంట్ పి. పెంచలయ్య కమిటీ సభ్యుల తోకలిసి మేడే సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మధ్యా హ్నం పేదలకు అన్నదానం నిర్వహించామని మాకు అన్ని విధాలా సహాయ సహకా రాలందించిన డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబు, శ్రావణ కు మార్ (కానిస్టేబుల్) సింగం శెట్టి వేంకటేశ్వర్లు, గోరె బాయ్,పి. శ్రీనివాసులు, కూరగాయలు వేంకోటేశ్వ ర రావు, తదితరులు సీఐ టీయు యూనియన్ కార్యదర్శి రేవూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు రమణయ్య, జాయింట్ సెక్రటరీ పంతగాని సాయి, కోశాధికారి పంతగాని చిరు,సభ్యులందరు కృతజ్ఞతలు తెలిపారు.